# కర్నూలు । నంద్యాల వార్త

7 జూన్, 2024 | శుక్రవారం | పేజీలు 4


## టీజీ భరత్‌కు వెల్లువలా అభినందనలు : పలు సంఘాల నాయకులు

**కర్నూలు హాస్పిటల్, జూన్ 6, ప్రభాతవార్త:**

కర్నూలు అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన టీజీ భరత్‌కు గురువారం పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వెల్లువలా అభినందనలు తెలుపుతున్నారు. ఏపీ ఎన్‌జిఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు విసిహెచ్ వెంగల్‌రెడ్డి, సెక్రెటరీ జవహర్‌లాల్, మాజీ జిల్లా అధ్యక్షుడు క్రిష్టఫర్, దేవకుమార్, సిటి ప్రసిడెంట్ కాశేన్న, క్లాస్ ఫోర్తు జిల్లా ఉద్యోగం సంఘం అధ్యక్షుడు మద్దిలేటి, డ్రైవర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, పలు ఉద్యోగ సంఘాల నాయకులు టీజీ భరత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# మిడుతూరు చుట్టుపక్కల భారీ వర్షం

- నిండిన మద్దిగుండం చెరువు
- ఉధృతంగా ప్రవహించిన కుందు, కాకిలేరు వాగు
- ఇల్లు కూలింది... పెను ప్రమాదం తప్పింది....
- తెల్లవారుజాము నుంచి నిలిచిపోయిన వాహనాలు
- వాగులో కొట్టుకుపోయిన కారు, గడ్డివాము









2లో

**మిడుతూరు, జూన్ 6, ప్రభాతవార్త;**

తెల్లవారుజామున తేలికపాటి జల్లులు మొదలయ్యాయి. రుతుపవనాల ప్రభావంతో పడుతున్న వర్షమే కదా అనుకున్నారు. కానీ ఉదయం నిద్రలేచి బయటకు వచ్చి చూడగానే కాకిలేరు వాగు, కుందువాగులకు వరదనీరు చేరుకుని ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. ఎన్నో నెలలుగా వర్ష కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు సంభ్రమాచార్యులు కలిగాయి. కానీ అంతకుమించి చుట్టుపక్కల ప్రాంతాల్లో పడిన భారీ వర్షాలకు కుందు, కాకిలేరు వాగు పొంగిపొర్లుతూ ఉధృతంగా ప్రవహించడంతో గృహాలు, పొలాలు జలమయమయ్యాయి. మిడుతూరు మండలంలో గార్గేయపురం గ్రామంవైపు ఉన్న గ్రామాలతో పాటు ఓర్వకల్లు పరివాహక ప్రాంతాలతో గురువారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. దీంతో వరదనీరు ఉధృతంగా ఉందు, కాకిలేరు వాగులో చేరుకుని ప్రమాదస్థాయిని దాటి ప్రవహించాయి. అయితే మిడుతూరులో పెద్దగా వర్షం ప్రభావం లేకున్నా కడుమూరు, మాసాపేట, ఆవైపు ఉన్న గ్రామాల పరిధిలో వర్షం పడడంతో ఆ నీరంతా వాగుల ద్వారా మిడుతూరు సమీపంలోని నంద్యాల రహదారి కాకిలేరు వాగు, ప్రమాదస్థాయి దాటి ప్రవహించడంతో గురువారం తెల్లవారుజామున నుంచి వాహనాల రాకపోకలకు బ్రేక్ పడింది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదేవిధంగా ఓర్వకల్లు పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి ఉధృతంగా కుందువాగు ప్రవహించడంతో ఆ నీరంతా మద్దిగుండం చెరువుకు చేరుకుని అలుగు దాటి ప్రవహించింది. దీంతో ఈ యేడాది మొదటిసారిగా మద్దిగుండం చెరువు నిండింది. అదేవిధంగా కాకిలేరు ప్రమాదస్థాయి దాటి ప్రవహించడంతో మిడుతూరులోని ఎస్సీ కాలనీ, ఎన్టీఆర్ నగర్‌లోని ఇళ్లల్లోకి నీరు ప్రవేశించడంతో స్థానికులు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ ప్రాంతంలో ఒక కారు, గడ్డివాము కాకి నీటి ఉధృతికి కొట్టుకుని పోగా, స్థానికులు ట్రాక్టర్ సాయంతో అతి కష్టం మీద వాగులో కారు మరింత ముందకు కొటుట్కుఉపోకుండా తాళ్లలో కట్టి అదుపు చేశారు. గడ్డివాము మాత్రం వరదనీటిలో అలాగే ఉంది. మిడుతూరు సమీపంలోని నంద్యాల రహదారి పక్కన తెల్లవారుజామున కురిసిన భారీవర్షానికి జయలక్ష్మికి చెందిన ఇల్లు కుప్పకూలిపోయింది. ఆ సమయంలో ఇంటి ముందు రేకుల కింద పిల్లలు, పెద్దలు, నిద్రిస్తుండడంతో పెను ప్రమాదం తప్పిపోయింది. జలకనూరు, తలముడిపి గ్రామాల రహదారులపై కుందువాగు పొంగి పొర్లడంతో రాకపోకలకు తీవ్ర జాప్యం ఏర్పడింది. ముంపుకు గురైన ప్రాంతాలను తహసీల్దార్ తులసమ్మ, డిప్యూటీ తహసీల్దార్ షానవాజ్, ఆర్ఐ మహ్మద్‌హుసేన్, వీఆర్వోలు రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు సందర్శించారు. అలాగే ఎస్ఐ జగన్‌మోహన్ ప్రమాదస్థాయి దాటి ప్రవహిస్తున్న కుందు, కాకిలేరు వాగును సందర్శించి దగ్గరుండి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టారు.

### చింతలాయపల్లె గ్రామంలో
## దారుణం హత్య

**నంద్యాల, జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి**

అ మహిళతో చనువు వద్దని ఇద్దరు వ్యక్తులను మరో వ్యక్తి మందలించాడు.అయితే మందలించాడని అతనినిమందలిపై మదన పడి మహిళ భర్తకు ఏకంగా హత్య చేయాలనే తలంపుతో మద్యం తాగడానికి పిలిపించుకుని అక్కడ ఫుల్‌గా మద్యం సేవిస్తు మహిళ వ్యవహారము బయటకు రావడముతోముందే ప్లాన్‌తో వచ్చిన యువకులు అతని అతికిరాతకముగా రాళ్లతో హత్యం చేసిన సంఘటన చింతలాయపల్లెలో చోటు చేసుకుంది. కొలిమిగుండ్ల యస్ఐ తెలిపిన వివరాల మేరకు కొలిమిగుండ్ల మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో ఒక మహిళతో అదేగ్రామానికి చెందిన మంజుల రామంజి.మంజుల పెద్దపుల్లయ్యలఅనే ఇద్దరు వ్యక్తులతో అ మహిళతో చనువుగా ఉంటుంది.అయితే ఈ విషయం అమె భర్త అయిన మంజుల మృతుడు నాగేంద్ర(34) అనే వ్యక్తి తెలిసి అ ఇద్దరు వ్యక్తులను మందలించారు.దీనిని మనస్సులో పెట్టుకుని ఏకంగా అతనిని పైకి పంపిస్తే అమెతో సుఖంగా ఉండ వచ్చు అని దురాలోచించారేమో అందులో బాగంగా బుదవారము రాత్రి మృతుడు నాగేంద్రను మద్యం తాగుదామని ఇంటి వద్దకువెల్లి పిలిచారు. దీనితో వారిని నమ్మి రాత్రి 9గంటల సమయంలో మృతుడు వారి వెంట మద్యం తాగడానికి బయటకు వెల్లారు.అక్కడ ముగ్గురు ఫుల్‌గా మద్యం తాగారు.అసమయంలో అక్కడ మహిళ విషయం ప్రస్తావనకు రావడముతో మాట మాట పెరిగి ముందే పక్కా ప్లాన్‌తో వచ్చిన నిందితులు ఇద్దరు నాగేంద్రను అతిదారుణంగా రాళ్లతో పొడిచి హత్య చేశారని యస్ఐ చెప్పారు. సిఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అనంతరము నిందితులు ఇద్దరు పరార్ అయినట్లు సమాచారము వారి కొరకు గాలిస్తున్నామని యస్ఐ చెప్పారు.



## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

**బేతంచెర్ల, జూన్ 6, ప్రభాతవార్త:** పట్టణంలోని సబ్‌రిజిష్టర్ కార్యాలయ సమీపంలో గురువారం విద్యుత్ షాక్‌కు గురై గాజుల ఈశ్వరమ్మ (48) అనే మహిళ మృతి చెందింది. వివరాల మేరకు మండల పరిధిలోని గోరుమాన్ కొండకు చెందిన గాజుల బాలీశ్వర్‌రెడ్డి, ఈశ్వరమ్మలు బేతంచెర్ల పట్టణంలో సబ్ రిజిష్టర్ కార్యాలయ సమీపంలో నివాసం ఉంటున్నారు. ఈశ్వరమ్మ విద్యుత్ స్విచ్ వేసేందుకు పోయి షాక్‌కు గురైంది. సమాచారం తెలుసుకున్న ఇరుగుపొరుగు వారు వైద్యం కోసం స్థానిక శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలికి భర్తతో పాటు కుమారుడు, కూతురు ఉన్నారు.



### ప్రశాంతంగా విజయవంతంగా ఎన్నికలు పోలింగ్
## ... కౌంటింగ్ సజావుగా ముగిశాయి

**సహకరించిన అందరికీ ధన్యవాదాలు - జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన**

**కర్నూలు, జూన్ 6, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రశాంతంగా, విజయవంతంగా సాధారణ ఎన్నికలు - 2024 ప్రక్రియ జరిగిందని, సాధారణ ఎన్నికలు-2024 ప్రక్రియకు సహకరించిన అందరికీ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన ధన్యవాదాలు తెలియచేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ పూర్తైన తర్వాత కౌంటింగ్ కేంద్రం నుండి తెచ్చిన ఈవీఎంలను నియోజకవర్గాల వారీగా కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ లో గురువారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరచి సీల్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఇంతకుముందు పోలింగ్, ఇప్పుడు కౌంటింగ్ సజావుగా, ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల నిర్వహణకు సహకరించిన జిల్లా ప్రజలకు, ఓటర్లకు, అన్ని శాఖల అధికారులు,



సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీడిఓలు, కేంద్ర బలగాలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టోరియల్ అధికారులు,పోలింగ్,కౌంటింగ్ సిబ్బంది, జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఎన్నికల నిర్వహణ లో పాల్గొన్న ఇతర అధికారులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు అందరికీ కలెక్టర్ ప్రత్యేకంగా

## కోట్ల కుటుంబానికి రాష్ట్రంలో అత్యున్నత మంత్రి పదవి దక్కనుందా ?

- **తేదేపా అధినేత చంద్రబాబు ఫోన్‌కాల్‌తో హుటాహుటినా విజయవాడకు వెళ్లిన కోట్ల దంపతులు**
- **టీడీపీ శ్రేణుల్లో మొదలైన కోలాహలం**
- **దేశం నుండి రాష్ట్రం వరకు పేరుగాంచిన కోట్లకు మొదటిసారే కేబినెట్ బెర్త్ ఖరారా**

**బేతంచెర్ల ,జూన్ 6, ప్రభాతవార్త:** దేశంతోపాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి వరకు అలంకరించిన కోట్ల కుటుంబానికి ఈసారి ఏర్పడబోయే రాష్ట్ర కేబినెట్‌లో బెర్త్ ఖరారే అన్న వాదనలకు బలం చేకూర్చుతూ తేదేపా అధినేత చంద్రబాబు నాయుడు నుండి ఫోన్ కాల్ రావడంతో కోట్ల జయసూర ్యప్రకాష్‌రెడ్డి, కోట్ల సుజాతమ్మలు గురువారం హుటాహుటినా అమరావతికి బయలుదేరి వెళ్లారు. దీంతో టీడీపీ శ్రేణుల్లో కోలాహలం ప్రారంభమైంది. ఖచ్చితంగా అత్యున్నత హోదా కలిగిన మంత్రి పదవి కూటమి ప్రభుత్వంలో కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డికి వరిస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో 1991 వరకు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి తనదైన మార్కుతో రాజకీయాలు చేయడం జరిగింది. తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని రాజకీయాల్లో ఏర్పరుచుకోవడం జరిగింది. అనంతరం తన తనయుడు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి 1991లో కర్నూలు పార్లమెంట్ నుండి ఎంపిగా పోటీచేసి గెలుపొందారు. అలాగే 2004,2009లోను కర్నూలు పార్లమెంట్ ఎంపిగా జయసూర్యప్రకాష్‌రెడ్డి విజయం సాధించడం జరిగింది. 2009 అనంతరం 2012లో కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డికి కేంద్ర కేబినెట్‌లో రైల్వేశాఖ సహాయ మంత్రిగా పదవి దక్కడం జరిగింది. అలాగే ఆయన సతీమణి కోట్ల సుజాతమ్మ 2004లో డోన్ ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆమె గెలుపొందలేదు. దీంతో రాష్ట్ర కేబినెట్‌లో వారికి పదవి దక్కలేదు. 2024 ఎన్నికల్లో అనుహ్యంగా కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. కేవలం 40 రోజుల్లోనే జయసూర్య ప్రకాష్‌రెడ్డి కోట్ల కుటుంబానికి డోన్ నియోజకవర్గ ప్రజలతో ఉన్న అనుబంధంతో వైసీపీకి రాష్ట్రంలోనే పదిలమని భావించిన డోన్ అసెంబ్లీ నుండి విజయఢంకా మోగిస్తూ గెలుపొందడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎంతో రాజకీయ ప్రాశస్త్యం కలిగిన కోట్ల కుటుంబానికి ఏర్పడబోయే ఎన్డీయే కూటమి నూతన ప్రభుత్వంలో కేబినెట్‌లో బెర్త్ ఖరారని అందరు భావిస్తుండంగానే తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు నుండి ఫోన్‌కాల్ వచ్చిందని తెలియడంతో టీడీపీ శ్రేణులు ఆనందోత్సవాల్లో మునిగి తేలుతున్నాయి. ఇప్పటి వరకు రాష్ట్ర కేబినెట్‌లో పెద్దాయన స్వర్గీయ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి అనంతరం దాదాపు మూడు దశాబ్దాలపాటు కేబినెట్‌లో స్థానం దక్కని కోట్ల కుటుంబానికి ఈ మారు మంత్రి పదవి వస్తే వారి పాలన ఎలా ఉంటుందోనన్నది నియోజకవర్గ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనా కోట్లకు అత్యున్నత మంత్రి పదవి దక్కి నియోజకవర్గ అభివృద్ధిని మరింత వేగంగా చేయడంతోపాటు జిల్లాస్థాయిలో అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కోట్ల కుటుంబం పాటుపడాలని ఉమ్మడి జిల్లా వాసులు కోరుకుంటున్నారు.

## ఆదవాణి..కమలానికి తొలిబోణి..

:-ఆదోని (యాదవగిరి) కోటలో వికసించిన కమలం..
:-బీసీ అభ్యర్థికి జై కొట్టిన ఆదోని ఓటర్లు..
:-40 రోజుల వ్యవధిలోనే విజయ ఢంకా మోగించిన పార్థసారధి..
:-స్థానికేతరుడైనా ఆదరించిన ఓటర్లు..
:-టీడీపీ, జనసేన సహకారంతో విజయ దుందుబి..



2లో

**కోసిగి, జూన్ 6, ప్రభాతవార్త :** ఆదోని(యాదవగిరి)కోటపై తొలి సారి గా కమలం వికసింది..ఆదవాణిలో తొలిబోణి కొట్టిన కమలం పరిమళించింది.. కోటలో పువ్వు పాగ వేసి వికసించి సువాసన వెదజల్లింది.... ముఖ్యంగా ఆదోని చరిత్రలో మొట్ట మొదటి సారిగాకమలం వికసించింది.. దీంతో ఎన్‌డిఏ కూటమి టీడీపీ, జనసేన, జీజేపిల తరుపున పోటీ చేసిన డాక్టర్ పార్థసారధి విజయకేతనం ఎగురవేసాడు..స్వతహాగా డాక్టరు అయిన పార్థసారధి రోగుల నాడీ మాత్రమే కాదు.. ప్రజల నాడీనికూడా పట్టుకున్నారు.. ముఖ్యంగా స్థానికేతరుడైనప్పటికీ ఎన్డీఏ కూటమి తరుపున బీజేపి టికెట్ పొంది ఆదోని నియోజకవర్గం లోకి అడుగు పెట్టిన 40 రోజులకే ఓటరు అభిమానాన్ని చూరగొంటూ విజయం వైపు దూసుకెళ్లారు..ఆదోనిలో మూడుసార్లు ఎంఎల్‌ఎగా గెలుపొందిన సాయిప్రసాద్‌రెడ్డికి ఇన్ని ఏళ్లు ఆదోని కోట కంచుకోటగా ఉండేది..అయితే మొదటి సారిగా యాదవగిరి అంటే ఆదవాణి కోటపై కమలం వికసించి పరిమళింపజేసింది..డాక్టర్ పార్థసారధి సాయి ప్రసాద్‌రెడ్డికి ఝలక్ ఇచ్చారు..ఎన్నికల ముందు గెలుపు మనదే అంటూ పనిచేయాలని తన సహచర శ్రేణులకు నిరంతరం తెలియజేస్తూ పార్థసారధి విజయంలో వందశాతం సఫలీకృతులయ్యారు.. ముఖ్యంగా బీజేపీకి టికెట్ ఇస్తేఆదోనిలో అధిక శాతం ఉండే ముస్లీంలు ఓటు వేయరని అంతేకాక పార్థసారధి స్థానికేతరుడని ప్రచారం జోరుగా సాగింది.. అయితే తాను ఎంఎల్‌ఎగా గెలిస్తే నియోజకవర్గానికి చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఓటర ్లకు వివరించడం ఆయన నమ్మకం పట్ల విశ్వాసాన్ని కల్పించుకున్న ఓటర్లు ఓటు ద్వారా ఆదరించడంతో ఘన విజయం సాధించారు..పైగా ఎని ్నకల ప్రచారంలో భాగంగా భారత రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాలను ఆదోనికి తీసుకొచ్చి పార్థసారధి తన బలం ఏమిటో ప్రత్యార్థులకు చూపించాడు.. ముఖ్యంగాతనను గెలిపిస్తే కేంద్రం నుండి ఆదోనికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో ఆదోనిని నడిపిస్తానని ఆదవాని ప్రజలకుహామి ఇచ్చారు..

## నైరుతి రుతుపవనాల ఆగమనంతో మండలవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

- ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ నది



**గడివేముల, జూన్06, ప్రభాతవార్త;** నైరుతి రుతుపవనాల ఆగమనంతో గడివేముల మండలవ్యాప్తంగా బుధవారం రాత్రి నుంచి తెల్లవారుజామున వరకు విస్తారంగా వర్షాలు కురవడంతో కుందూ నది ఉధృతంగా ప్రవహించింది. కుందూనది ఉధృతితో నది పరివాహక ప్రాంతంలోని పంట పొలల్లోకి నీరు భారీగా చేరింది. సకాలంలో కురుస్తున్న ఈ వర్షాలతో ఖరీఫ్‌పై రైతుల్లో ఆశలు చిగురించాయి. పొలాలు దున్ని పంటలు సాగు చేసుకోవడానికి మంచి అదునుగా ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతన్నలు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. చాలా రోజుల తర్వాత విస్తారంగా వర్షాలు కురవడంతో అన్నదాతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కుందూ నది ఉధృతితో తలముడిపి వద్ద గడివేముల నుంచి నందికొట్కూరు వెళ్లే ప్రయాణికుల రాకపోకలకు కాస్త అంతరాయం ఏర్పడింది.



## కలెక్టరేట్‌లోని గోడౌన్‌లో ఈవీఎంలు భద్రం

### జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన

**కర్నూలు, జూన్ 06, ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ అనంతరం కౌంటింగ్ కేంద్రం నుండి తీసుకొని వచ్చిన ఈవీఎంలను నియోజకవర్గాల వారీగా కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ లో భద్రపరచి సీల్ వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పేర్కొన్నారు. గురువారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ అనంతరం కౌంటింగ్ కేంద్రం నుండి తీసుకొని వచ్చిన ఈవీఎంలను నియోజకవర్గాల వారీగా కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచి జిల్లా కలెక్టర్ /జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన సీల్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ పూర్తైన తర్వాత కౌంటింగ్ కేంద్రం నుండి తీసుకొని వచ్చిన ఈవీఎంలను నియోజకవర్గాల వారీగా జిల్లాకు సంబంధించిన అన్ని ఈవీఎంలను జిల్లా కలెక్టరేట్ లోని గోడౌన్ లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచి సీల్ చేయడం జరిగిందన్నారు..ఈవీఎం గోడౌన్ లోని కింద అంతస్తులో అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన వివిప్యాట్ లను, పైన అంతస్తులో అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన



బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లను భద్రపరచి సీల్ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.కలెక్టర్ గారి వెంట జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన రావు, డిపిఓ నాగరాజు నాయుడు, తదితరులు పాల్గొన్నారు..

# గోస్పాడు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషిచేయాలి

## - ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** గోస్పాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు ఒకేమాటపై ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని పిపి నాగిరెడ్డి విషయంలో ఏ ఒక్కరు అందోళన చెందాల్సిన అవసరం లేదని నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్నికైన ఫరూక్‌ను అభినందించడానికి పిపి నాగిరెడ్డి వచ్చి శాలువ కప్పి అభినందించడం నంద్యాలో చర్చకు దారితీసింది. ఈనేపథ్యంలో ఫరూక్ గోస్పాడు మండల నాయకులతో మాట్లాడుతూ ఎన్నికల రోజు నాగిరెడ్డి తనకు చేసిన అన్యాయం జీవితంలో మరిచిపోలేనిదని ఎన్నికల్లో తనకు సహరించాల్సిందిగా మీ ఇంటికి వచ్చి టీ తాగి వెళ్తానని కోరినప్పటికి నాగిరెడ్డి ఎలాంటి సంకోచం లేకుండా తనను రావద్దని చెప్పడం చాల బాధ కలిగించిందని భవిష్యత్తులో నాగిరెడ్డికి ఎలాంటి సహాయ సహకారాలు నా వైపు నుండి ఉండవని ఎన్నికల్లో నా విజయం కోసం పనిచేసిన గోస్పాడు మండల నాయకులు, కార్యకర్తల నిర్ణయం మేరకు నడుచుకొని ప్రజలకు మంచిచేద్దామని గోస్పాడు మండల నాయకులకు ఎమ్మెల్యే ఫరూక్ పూర్తిస్థాయి భరోసా ఇచ్చారు. మండలస్థాయి నాయకులు మాట్లాడుతూ నాగిరెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ కేసులో ఇరికించి ఎన్నోరకాలుగా ఇబ్బందులు చేశారని నాగిరెడ్డి వేధింపులు తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ విజయానికి శక్తివంచనలేకుండా కృషిచేశామని నాగిరెడ్డి అధికారం లేకుండా 24 గంటలు ఉండలేరని నాగిరెడ్డి విషయంలో మాత్రం మేమందరం ఒప్పుకునే పరిస్థితి లేదని తెగేసి చెప్పారు.



# టిడిపి నాయకుడు మృతి

## - నివాళ్లు అర్పించిన షెక్షావలి చౌదరి



**బేతంచెర్ల, జూన్ 6, ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్ నగర్‌కు చెందిన టిడిపి నాయకుడు కోటకొండ ప్రసాద్ (48) మృతి చెందడం పట్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, స్థానిక నాయకుడు ఆవుల రామకృష్ణలు నివాళ్లు అర్పించారు. అనారోగ్యానికి గురైన ప్రసాద్ మృతి చెందిన సమాచారం అందుకున్న షేక్షావలి చౌదరి, రామకృష్ణలు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శీనయ్య సేవలు మరువలేనివి - బీసీ ఇందిరారెడ్డి

**- వసుధ ఫౌండేషన్ ద్వారా రూ.37వేలు విలువచేసే చెక్కులను పంపిణీ చేసిన బీసీ ఇందిరారెడ్డి**



**బనగానపల్లెరూరల్ ,జూన్ 6, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య సేవలు మరువలేనివని, అవి బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి కొనియాడారు. గురువారం వసుధ ఫౌండేషన్ సహకారంతో టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో నలుగురికి ఆరోగ్య పరిస్థితి సరిగాలేనందున రూ.37వేలు విలువచేసే చెక్కులను బీసీ ఇందిరారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ శీనయ్య సేవలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చాలా మంచి కార్యక్రమాన్ని పేదలకు చేరువ చేరవేస్తున్నారని ఆమె తెలిపారు. అనంతరం టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ ఈ సేవ కార్యక్రమాలన్ని కూడా బీసీ కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెలుతున్నామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యాభివృద్ధి, వైద్యానికి వసుధ ఫౌండేషన్ ద్వారా ఎంతో సహకారం అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, బాలిరెడ్డి, మీరాపురం బత్తుల బాలిరెడ్డి, లాయర్ నాగేంద్రారెడ్డి, యనకండ్ల ఖాదర్, నాగశేషులు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు మల్లారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిడుతూరు చుట్టుపక్కల భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)



ముఖ్యంగా నంద్యాల రహదారిపై గురువారం తెల్లవారుజాము నుంచి ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు గానీ, ప్రజలు గానీ వాగులో ప్రమాదాలకు గురికాకుండా దగ్గరుండి వారిని వాగు దాటించే ప్రయత్నం చేశారు. మిడుతూరు సమీపంలోని నంద్యాల రహదారి సమీపంలో కల్లాలలో నీరు చేరుకుంది. అలాగే బీఎసెన్ఎల్ టవర్ వరకు భారీగా వరదనీరు చేరుకొని రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

# ఆదవాణి..కమలానికి తొలిబోణి..

**(మొదటి పేజీ తరువాయి)** అంతకంటే ముఖ్యంగా బీజేపీకి ముస్లింలు వ్యతిరేకులు కాదు అని వారితోనే జత కట్టి స్నేహం చేసారు.దీంతో ముస్లింలు కూడా పార్థసారధితో జత కట్టారు.. మరి ముఖ్యంగా వాల్మికి సామాజిక వర్గానికి చెందినప్పటికి ఆదోని టికెట్ కోసం డిల్లీ పెద్దలతో ఉన్న పరిచయంతోనే కూటమిలో భాగంగా ఆదోని టికెట్‌ను సంపాదించుకున్నాడు..దీంతో నిబద్దత, గెలవాలన్న సంకల్పం, ప్రేమ గుణం, సేవా లక్ష్యంతో పార్థసారథి ముందుకు సాగడం జరిగింది..కూటమిలోని టీడీపీ జనసేన పార్టీల నాయకులు తన వెంటరాగా వారి సహకారంతో నాయకుల కృషి ఫలించింది..ఈ నేపథ్యంలో హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో సాయిప్రసాద్‌రెడ్డిపై 18వేలకు పైగా ఓట్ల మెజారిటీతో పార్థసారథిఘన విజయం సాధించి ఆదోని కోటపై కమలాన్ని ప్రతిష్టించారు..పార్థసారధిని నమ్మి ఓటు వేసిన ప్రజలపై అదే విశ్వాసం కల్పించి ఆదోనిని అభివృద్ధి వైపు తీసుకెళ్తారో లేదో భవిష్యత్తుపై వేచి చూడాలి మరి..

# కమర్షియల్ బిల్డింగ్‌లో నడుస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి

## -ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఏఐఎస్ఎ




**కర్నూలు విద్య, జూన్ 6, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా కమర్షియల్ బిల్డింగ్‌లలో నడుపుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజులు డిమాండ్ చేశారు. నగరంలోని ఆర్ఐఓ కార్యాలయంలో ఆర్ఐఓకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈసందర్భంగా పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భాస క్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన న్న, ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజులు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా అక్రమంగా వివిధ కోర్సుల పేరుతో ఎన్ 120, ఎన్ 40, సూపర్ చైనా, మెడికల్ ఐసి, స్పార్క్ ఐఐటి ఫౌండేషన్ అనే పేరుతో లక్షలకు పైగా వసూలు చేస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలపై చర ్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగట్లో సరుకుల్లా పుస్తకాలను రూ.8 వేల నుంచి రూ.15 వేల వరకు కళాశాల నందు బహిరంగంగా అమ్ముతున్నారన్నారు. కమర్షియల్ బిల్డింగ్‌లు, రేకుల షెడ్లలో కనీసం వసతులు లేకుండా కళాశాల నడుపుతున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టి కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అకాడమి కోచింగ్ సెంటర్ పేరుతో కళాశాలలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగార్జున, పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, నగర అధ్యక్షులు దామోదర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అజయ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, ఉదయ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్-2024 ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు అఖండ విజయం




**కర్నూలు విద్య, జూన్ 6, ప్రభాతవార్త:** ఎన్‌టిఎ విడుదల చేసిన నీట్-2024 ఫలితాలలో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు చరిత్రలో ఎన్నడు లేనివిధంగా అదు ్భత ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని ఎస్ఆర్ విద్యాసంస్థల జోనల్ ఇంచార్జ్ టి రఘువీర్ తెలిపారు. నీట్-2024లో కురువ రమేష్‌కు 630 మార్కులు, మల్లెల కీర్తి 626 మార్కులు, విజయానంద్‌కు 620 మార్కులు, రామలక్ష్మీ 593 మార్కులు, రంజీత్‌కుమార్ 576, ఎం తేజస్వర్ 557, వి హిందూ 552, ఖాజా మున్నా 529, చరణ్ తేజ్ 513, శ్రీ లికిత 510, నిత్య 507, చరిత 500, యం లక్ష్మణ్ 498, పి పవన్ 478, రాము 512 మార్కులతో ప్రతిభను చాటారు. ఈ విజయానికి కృషిచేసిన ప్రిన్సిపాల్స్‌కు మరియు లెక్షరర్‌లకు బోధనేతర సిబ్బందిని టి రఘువీర్ అభినందించారు. సాధారణ గ్రామీణస్థాయి విద్యార్థులతో నీట్-2024లో టాప్ మార్కులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు విద్యాసంస్థకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన విద్యార్థులను టి రఘువీర్ వారిని అభినందించారు. ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టరు సంతోష్‌రెడ్డి, సిఈఓ సురేందర్‌రెడ్డి, జిఎం రాజేంద్రప్రసాద్‌లకు జోనల్ ఇంచార్జ్ టి రఘువీర్ కృతజ్ఞతలుతెలిపారు. ఈసంవత ్సరం విడుదలైనటువంటి అన్ని జాతీయ, రాష్ట్రస్థాయి పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ కళాశాలయే నెం.1 అని మరోసారి నిరూపించడం జరిగింది.

# దీర్ఘకాలిక సెలవులు, డిప్యూటేషన్‌లు రద్దు

**-కేంద్రానికి, తెలంగాణకు వెళదామనుకున్న పలువురు ఉన్నతాధికారుల దరఖాస్తులు తిరస్కరణ**

**నంద్యాల, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త ప్రభుత్వం ఏర్పడుతున్న దృష్ట్యా దీర్ఘకాలిక సెలవు, డిప్యూటేషన్లు రద్దుచేసుకొని కేంద్రానికి, తెలంగాణకు వెళదామనుకున్న గత ప్రభుత్వంలోని పలువురు ఉన్నతాధికారుల ధరఖాస్తులను ప్రభుత్వం తిరస్కరిస్తు అటువంటి రిలీవ్‌లపై బ్యాన్ విధించింది. తన డెప్యూటేషన్‌ను రద్దుచేయమని సెలవుపై వెళ్తానని తిరుమల ఈఓ ధర్మారెడ్డి ధరఖాస్తులను ప్రభుత్వం తిరస్కరించింది. ఏపీ నుంచి రిలీవ్ చేయాలని గణులశాఖ ఎండి వెంకటరెడ్డి, సమాచారశాఖ కమిషనరు విజయకుమార్‌రెడ్డి, బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండి వాసుదేవరెడ్డి, ఏపీఎస్ఎఫ్ఎల్ ఎండీ మధుసూధన్‌రెడ్డి, పరిశ్రమల కార్పొరేషన్ ఎండి రాజేశ్వర్‌రెడ్డి, స్టాంపులు, రిజిస్ట్రేషన్‌ల శాఖ ఐజి రామకృష్ణ, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి రావత్‌ల ధరఖాస్తులను తిరస్కరించారు.

# టిటిడి బోర్డు చైర్మన్‌గా కొణిదేల నాగబాబు

## - టిటిడి ప్రక్షాలనకు పవన్ శ్రీకారం



**నంద్యాల, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన నాయకుడు కొణిదేల నాగబాబుకు టిటిడి చైర్మన్‌గా అవకాశం కల్పించవచ్చనే ప్రచారం జోరుగా ఊపందుకుంది. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో భాగస్వామ్యం ఇప్పటికే కీలక మంత్రి పదవులు సాధించాలని చంద్రబాబుతో మంతనాలు చేస్తు, కేంద్ర పదవులతో పాటు ఉపముఖ్యమంత్రి, రాష్ట్రంలో కీలక శాఖలు, రాజ్యసభ స్థానాలు నామినేటెడ్ పోస్టులపై కూడ పవన్ గురిపెట్టినట్లు తెలుస్తోంది. విజయవాడ కనకదుర్గ గుడి చైర్మన్ పోస్టుకు తనను గెలిపించిన జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్‌ను సుజన, చిన్ని సిఫారసు చేయనున్నట్లు తెలుస్తోంది. దశాబ్ద కాలంగా జనసేనను నమ్ముకున్న వారందరికి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తు స్థానిక సంస్థల్లోను జనశ్రేణులకు ప్రాధాన్యం కల్పించనున ్న

# నీట్-2024లో 616 మార్కులు వచ్చిన విద్యార్థినికి అభినందనలు

**బేతంచెర్ల, జూన్ 6, ప్రభాతవార్త:** పట్టణంలో కంచర్ల సురేష్ చౌదరి, వసంతల కుమారుడైన కంచర్ల వారిష్ చౌదరి అనే విద్యార్థి ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో 616 మార్కులు సాధించడం పట్ల మండల కమ్మసంఘం నాయకులు గురువారం విద్యార్థిని దుశ్శాలువలు, పూలమాలలతో అభినందించారు. నీట్‌లో మెడికల్ విభాగంలో కంచర్ల వారిష్ చౌదరి ఇంత మంచి మార్కులు సాధించడం హర్షణీయం అన్నారు. ప్రతిభకు తగినట్టుగా ఉన్నతమైన మెడికల్ కళాశాలలో సీటు దక్కాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల కమ్మసంఘం నాయకులు వెంకట కృష్ణ, టిడిపి మండల



కన్వీనర్ యల్లా నాగయ్య, ఉన్నం సుధాకర్, వైవి మురళీకృష్ణ, పోలూరు రాఘవరెడ్డి తదితరులున్నారు.

# మాలమల్లేశ్వరుడికి అమావాస్య పూజలు

**హొళగుంద,జూన్ 6,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం అమావాస్య కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు మల్లయ్య స్వామి,మహేష్ స్వామిలు స్వామి వారికి కుంకుమార్చన,ఆకుపూజ,మహామంగళారతి తదితర పూజలు చేశారు. కొంత మంది భక్తులు ప్రతి మెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. భక్తులతో దేవరగట్టు ప్రాంగణం కిటకిటలాడింది.

# రాష్ట్రంలో ఎన్డియే కూటమి ఏవ్వరు ఊహించనిస్థాయిలో విజయం సాధించింది

## - ఈవిజయం ప్రజల విజయం



**కర్నూలు హాస్పిటల్, జూన్ 6, ప్రభాతవార్త:** గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో జరిగిన అరాచకాలకు, విధ్వంస పాలనకు, దోపిడీకి ప్రతిపక్షనాయకులు, క్యాడర్‌పై, ప్రజలపై బడుగు, బలహీనవర్గాలపై చేసిన దాడులను అక్రమ కేసులు, పౌర స్వేచ్ఛను హరించడం, వారి ఆస్తులకు రక్షణ లేకపోవడం విపరీతంగా పన్నుల ధరలు పెంచి అభివృద్ధి లేకపోవడం, పరిశ్రమలు లేకపోవడం, ఉన్నవాటిని వెళ్లగొట్టడం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం వంటి అంశాలపై ప్రజలు విసిగి వేసారిన జగన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఓటు రూపంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర అన్నారు. అన్నివిధాల నష్టపోయిన రాష్ట్రాన్ని బాగుచేయాలంటే ప్రజాపాలన రావాలంటే చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ ్యమంత్రిని చేయాలనే ధ ్యయంతో ప్రజలు స్వచ్ఛదంగా వచ్చి జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తు ఇచ్చిన హామిలను చిత్తశుద్ధిగా అమలు చేయడం జరుగుతుందన్నారు.

# కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దు అండగా మేముంటాం-కోట్ల హార్షవర్ధన్‌రెడ్డి



**కర్నూలు విద్య, జూన్ 6, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఏవ్వరు మనోధైర్యం కోల్పోవద్దని అండగా మేముంటామంటూ వైఎస్సార్‌సీపీ కోడుమూరు సమన్వకర్త కోట్ల హార్షవర్ధన్‌రెడ్డి కోడుమూరు వైసీపీ అభ్యర్థి డా.ఆదిమూలపు సతీష్‌లు పేర్కొన్నారు. ఏ క్యాంపు నందు సతీష్ స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోట్ల హార్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను,వాలంటరీ వ్యవస్థను, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల ముందుకు తీసుకువచ్చి అమలు చేసినా టిడిపి పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలు బలంగా నమ్మి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారన్నారు. వైఎస్సార్‌సీపీ తరుపున ఎన్నికల్లో వాలంటీర్లు పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున కృషిచేశారన్నారు. మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండడం మాకు కొత్త కాదని అనేక సంవత ్సరాల నుండి మేం, మా నాయకుడు అనేక ఇబ్బందికర పరిస్థితులు అధిగమించి ఐదు సంవత ్సరాల పాటు పరిపాలన సాగించామన్నారు. డా.ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత ్సరాలు నేను, కోట్ల హార్షవర్ధన్‌రెడ్డి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలు అధైర్యపడవద్దన్నారు. ఎన్నికల్లో ఓడిన కూడ పూర్తిగా 100 శాతం ప్రజల కష్టసుఖాల్లో మేంముంటామన్నారు. అదేవిధంగా నన్ను విశ్వసించని ప్రజలను కూడ ఈ ఐదు సంవత ్సరాలలో నన్ను విశ్వసించేలాగా నేను కష్టపడతానని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, గ్రామ సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

## - తీవ్ర ఇబ్బంది పడుతున్న గ్రామస్థులు



ఫోటో 6, ఎన్‌డిఎల్ 11: బిటిరోడ్డు మధ్యలో వదలివేయడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**నంద్యాల, జూన్ 6, ప్రభాతవార్తప్రతినిధి:** నంద్యాల మండలం పుసులూరు గ్రామంలో వైసీపీ ప్రభుత ్వంలో రెండు నెలల కిందట బిటిరోడ్డు వేసి సగం వదిలేయడంతో చిన్నవర్షానికి రోడ్డ ంతా జలమయం అయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బిటి రోడ్డు కోసం వాహనాలు పక్కనే ఉన్న పొలంలోకి దారి మల్లించడంతో చిన్నవర్షానికి వాహనాలు ఇరుక్కుపోతున్నాయని గ్రామస్థులు తెలిపారు. కాంట్రాక్టర్ వల్లే ఇదంతా జరుగుతుందని వచ్చేది వర్షాకాలం కావడంతో నీరు నిలబడి అంటువ్యాధులు ప్రబలుతాయని తమ గ్రామంలో త్వరగా బిటీరోడ్డు పూర్తిచేసేలా జిల్లా కలెక్టరు చర ్యలు తీసుకొని ఆర్ అండ్ బి అధికారులను అదేశించాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.



## పాణ్యం ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మాండ్ర, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, జూన్ 6, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో పాణ్యం ఎమ్మెల్యేగా విజయం సాధించిన తెదేపా సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి సతీమణి గౌరు చరితారెడ్డికి గురువారం నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, మాండ్ర సతీమణి మాండ్ర ఉమాదేవి, నందికొట్కూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన గిత్తా జయసూర్యలు శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా అధిష్ఠానం రెండు చోట్ల తమకు అవకాశం కల్పించడం, రెండు చోట్ల తమ అభ్యర్థులే విజయం సాధించడం హర్షణీయమని ఈ సందర్భంగా మాండ్ర, గౌరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ విజయం పట్ల దూదేకుల సంఘం హర్షం



**చాగలమర్రి ,జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆళ్లగడ్డ తాలుకాలో తెలుగుదేశం పార్టీ విజయం పట్ల మండల నూర్‌బాషా దూదేకుల సంక్షేమ సంఘం సంతోషం వ్యక్తం చేశారు. గురువారం వారు బీసీ సంఘం కార్యాలయంలో నూర్‌బాషా దూదేకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో దూదేకుల సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బీసీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అందువల్లనే ప్రజలు ఇంత పెద్ద భారీ మెజార్టీ కట్టబెట్టడం జరిగిందన్నారు. మరొకసారి సంక్షేమం సంఘానికి కార్పొరేషన్ ఏర్పాటుచేసి దూదేకుల అభివృద్ధికి చంద్రబాబు నాయుడు పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పీరయ్య, మస్తాన్, బాబయ్య, లాల్‌బాషా, పెద్దబాషా, ఇమామ్‌బాషా, బాలదస్తగిరి, దస్తగిరిస్వామి, ఉసేనయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగత్ విఖ్యాత్‌రెడ్డిని కలిసిన టీడీపీ నాయకులు



**చాగలమర్రి ,జూన్ 6, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ అసెంబ్లీ కూటమి అభ్యర్థి భూమా అఖిలప్రియ మంచి మెజార్టీతో విజయం సాధించడంతో చాగలమర్రి పట్టణానికి చెందిన 4వ ఎంపిటిసి ఇన్‌చార్జ్ జెట్టి నాగరాజు, జెట్టి ప్రసాద్‌లు గురువారం ఆళ్లగడ్డలోని భూమా అఖిలప్రియ నివాసంలో భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రామ్‌లను కలుసుకుని పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమా అఖిలప్రియ మరొకసారి మంత్రి పదవి చేపట్టాలని కోరుకుంటున్నమన్నారు. అలాగే గతంలో మాదిరిగానే తాలుకాను అభివృద్ధి పథంలో నడిపిస్తారని కోరుకుంటున్నమన్నారు. అఖిలమ్మ గెలుపు పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైలర్ ఖాదర్, జెట్టి సురేష్, జెట్టి నవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలప్రియ గెలుపుతో మొక్కుబడులు తీర్చుకున్న తెలుగు తమ్ముళ్లు



**చాగలమర్రి ,జూన్ 6, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బ్రహ్మానందరెడ్డి, డి.ఎం.బాషా, మస్తాన్, సింహాద్రి, షకూర్, షరీఫ్, ఓబయ్య, రమణారెడ్డి, లక్ష్మయ్యలు భూమా అఖిలప్రియ గెలుపు సందర్భంగా గురువారం మండలంలోని పెద్దవంగలి గ్రామంలో ఉన్న దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. అలాగే కడప జిల్లాలోని మైలవరం డ్యామ్ సమీపంలోని గైబుసా పహాడ్ దర్గాలో కూడా ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమా అఖిలప్రియ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మొక్కుబడులు తీర్చుకున్నమన్నారు. నిరంతరం ప్రజల సేవలో ఉన్న భూమా అఖిలప్రియకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మంత్రి పదవి ఇవ్వాలని వారు కోరారు.

## బీసీజీ టీకా తప్పనిసరి



**చాగలమర్రి ,జూన్ 6, ప్రభాతవార్త:** టీబీ నివారణకు బీసీజీ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ తెలిపారు. పట్టణంలోని సచివాలయాల్లో వైద్య సిబ్బంది వేస్తున్న బీసీజీ టీకా కార్యక్రమాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 780 మందికి బీసీజీ టీకాలు వేశామన్నారు. ఈ టీకాలును ప్రతి గురువారం సచివాలయాల పరిధిలో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు పైబడిన వారికి ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ పదవికి చంద్రశేఖర్‌రెడ్డి రాజీనామా



**పెద్దకడుబూరు, జూన్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన బాపురం చంద్రశేఖర్‌రెడ్డి రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం విలేకర్లకు తెలిపారు. వైసిపి పార్టీ ఓటమి చెంది అధికారం కోల్పోవడంతో తన పదవికి రాజీనామా చేయడం జరిగిందని తన రాజీనామా పత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా సంబంధిత ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు.

## పులిగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్న అల్లూరి వెంకటపతిరాజు



**కౌతాళంరూరల్, జూన్06, ప్రభాతవార్త;** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డీయే కూటమి ఘన విజయం సాధించడంతో గురువారం అమావాస్య సందర్భంగా మండలంలోని ఎరిగేరి గ్రామంలోని శ్రీ పులిగట్టు ఆంజనేయస్వామిని తెలుగురైతు జిల్లా కార్యదర్శి, క్లస్టర్-3 ఇన్‌చార్జి అల్లూరి వెంకటపతిరాజు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్‌డీఏ కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేసిన ప్రతి కార్యకర్త, నాయకులు, అభిమానులకు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపీ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్, ఎరిగేరి బసవరాజు, చెవుల రమేష్, వీరేష్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో విద్యార్థులు..!



**హొళగుంద, జూన్ 6, ప్రభాతవార్త :** రైతులు, రైతు కూలీలు వలసలు వెళ్లకుండ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టాయి. అయితే మండలంలో ఉపాధి పనులు రైతులు, రైతు కూలీలు కాకుండ విద్యార్థులు పనులు చేయడం గమనార్హం. వివరాల మేరకు మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో దాదాపు 156మంది ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారు. గురువారం రోజున కేవలం 56మంది మాత్రమే పనులకు హాజరయ్యారు. అయితే ఉపాధి పనులు చేసేందుకు తల్లి లేక తండ్రి స్థానంలో విద్యార్థులు పనులకు హాజరు కావడంతో పలువురు విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుందోనని గ్రామంలో చర్చించుకుంటున్నారు. మండే ఎండల్లో విద్యార్థులు పని చేస్తున్నారని వడదెబ్బ తగిలితే ఎవరిది భాద్యత అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆడుకునే వయసులో చిన్నపిల్లలతో పనిచేయడంతో ఘోరమని పలువురు మండిపడుతున్నారు. దీనిపై ఏపిఓ భక్తవత్సల్యంను ప్రభాతవార్త వివరణ కోరగా ఈ విషయమై విచారణ చేసి బాద్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జిల్లా పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా రామదాసుగౌడ్



**దేవనకొండ, జూన్ 6, ప్రభాతవార్త :** జిల్లా పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా దేవనకొండ మండలంలోని గుండ్లకొండ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, బిసి సామాజిక వర్గానికి చెందిన ఈ రాందాస్‌గౌడ్‌ను ఎన్నుకున్నట్లు టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం రాందాస్‌గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపి పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి చేసిన కృషికి, సేవలను గుర్తించి తనకు ఈ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టిడిపి అధిష్టానం ఇచ్చిన పదవికి కట్టుబడిగా పనిచేసి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. తనకు సహకరించి పదవి ఇచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు తిక్కారెడ్డి, టిడిపి పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి అభినందనల వెల్లువ



**బనగానపల్లెరూరల్ ,జూన్ 6, ప్రభాతవార్త:** ఇటీవలే వెలువడిన 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ తరుపున బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. ఈ మేరకు బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిని, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర ్పంచ్ బీసీ రాజారెడ్డిలను బనగానపల్లె పట్టణంతోపాటు నియోజకవర్గంలోని ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, బీసీ కుటుంబ అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో, శాలువలతో సత్కరిస్తూ కేక్‌కట్ చేసి అభినందలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు బీసీ జనార్దన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించినందుకు ప్రతిఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సలాం తదతరులు ఉన్నారు.

## కెఈ శ్యాంబాబుకు అభినందనల వెల్లువ



**తుగ్గలి, జూన్ 6, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో పత్తికొండ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన కెఈ శ్యాంబాబును పట్టణంలోని కార్యాలయం నందు ఎమ్మార్పీఎస్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ, ఆ గ్రామ టిడిపి నాయకులు వడ్డే రంగస్వామి, రంగస్వామి ఆచారిలు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందచేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టిఎం రమేష్ మాదిగ మాట్లాడుతూ యువ నాయకుడు కెఈ శ్యాంబాబు పత్తికొండ ఎమ్మెల్యేగా గెలుపొందడం చాలా సంతోషకరమన్నారు. ఆయన గెలుపునకు బొందిమడుగుల గ్రామంలో ఎంతో కష్టపడి తనవంతు కృషి చేయడం జరిగిందన్నారు. నమ్మకద్రోహులకు పత్తికొండ ఓటర్లు నిలువునా పాత్ర వేశారని అన్నారు. రాష్ట్రంలో మాదిగలంతా కూటమి గెలుపునకు ఎంతో కష్టపడి పనిచేశారని, చంద్రబాబు నాయకత్వంలో అన్నివర్గాల అభివృద్ధికి పాటుపడాలని, వైసిపి ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయిన మాదిగలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ బాబు, తెలుగు శ్రీరాములు, జిల్లా సుంకన్న, టిఎం రాజశేఖర్, వీరాంజనేయులు, సుధాకర్, వన్నూరు, మద్దిలేటి, ఏసోబు, పాండు, దేవరాజు, కాసీంవలి తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణలో గాయపడిన ఇరువర్గాలను పరామర్శించిన ఏసి శ్రీకాంత్‌రెడ్డి



**ఆదోని, జూన్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అలసందగుత్తి గ్రామంలో బుధవారం రాత్రి టిడిపి-వైసిపి కార్యకర్తలు ఇరువర్గాలు ఘర్షణలో గాయపడి ఆదోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏసి శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఏసి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగించాలని రాజకీయంగా పార్టీలు వేరువేరు అయినప్పటికీ గొడవలకు పోకూడదన్నారు. రాజకీయం శాశ్వతం కాదని గ్రామంలో అన్నదమ్ముల వలె బంధుమిత్రుల వలె ఒకరినొకరు ఆప్యాయతతో పలకరించుకుంటూ జీవనం కొనసాగించాలన్నారు. ఇలాంటి ఘర్షణలు రాబోవు రోజుల్లో పిల్లలకు మాయని మచ్చగా మారుతుందని ఎన్నికల సమయాలలో మాత్రమే రాజకీయంగా రాజకీయాలు చేయాలని వ్యక్తిగతంగా ఎప్పుడూ రాజకీయం చేయకూడదన్నారు. దయచేసి ఇరువర్గాలు కూడా ఇలాంటి వాటిని గ్రామం నుండి పారద్రోలేవిధంగా సహకరించి ఒకరినొకరు అన్నదమ్ముల వలె కలసిమెలసి జీవనం కొనసాగించాలని తెలిపారు.

## పగిడ్యాలలో వేసవి విజ్ఞాన శిభిరము ముగింపు వేడుకలు



**పగిడ్యాల, జూన్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల గ్రంథాలయంలో గురువారం వేసవి విజ్ఞాన శిభిరము ముగింపు వేడకలు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేసవి విజ్ఞాన శిభిరము ముంగింపు వేడుకల సందర్భంగా విద్యార్థులకు వివిధపోటీలు నిర్వహించారు. క్యారమ్స్, మ్యుజికల్‌చైర్ ్స, లెమన్‌స్పూన్, రన్నింగ్‌రేస్, స్కిప్పింగ్, క్రికెట్, పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ, అందజేశారు. ఈసందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభము అవుతున్నాయి కావున విద్యార్థులు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులు చెప్పెపాఠశాలు శ్రద్దగా విని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు పాఠశాల ప్రారంభము నుండి

ఒక లక్ష్యంతో చదువుకుని ఉన్నత విద్యావంతులుగా రాణించేందుకు ఒక ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. విరామ సమయంలో గ్రంథాలయం వచ్చిపుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ సూచించారు. క్యారమ్స్ టీంలో వి.లక్ష్మీధర, బి.పవన్ ప్రథమబహుమతి, ఎం.ఊహలత, ఎం.చరణ్, ద్వితీయ బహుమతి పొందారు. మ్యూజికల్ చైర్స్‌లో ప్రథమ బహుమతి శివాణి, రెండవ బహుమతి ఊహలత, మూడవ బహుమతి జ్యోతి, గెలుపొందారు. లెమన్‌స్పూన్, రన్నింగ్‌రేస్, క్రికెట్ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను, అలాగే పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ నేపథ్యంలో స్పీట్స్ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు.

## ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని సన్మానించిన మండల వైసిపి నేతలు

:- వరుసగా నాల్గవసారి గెలవడం పట్ల అభినందనల వెల్లువ



**పెద్దకడుబూరు, జూన్ 6, ప్రభాతవార్త :** వరుసగా నాల్గవసారి ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డిని పెద్దకడుబూరు మండల వైసిపి నాయకులు బాపురం చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్రరెడ్డి, గజేంద్రరెడ్డి, శివరాంరెడ్డి, పూజారి ఈరన్న, ముక్కరన్న, అర్లప్ప తదితరులు గురువారం ఆయన నివాసానికి వెళ్లి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఓటమి ఎరుగని నేతగా రికార్డు సృష్టించాడని తిరుగులేని నాయకుడుగా ప్రజలు ఆదరించారన్నారు. ఆయన ప్రజలకు చేస్తున్న సేవ, సహాయ, సహకారాలు, మంచితనం ఈస్థాయికి తీసుకొచ్చాయన్నారు. ఎన్నికల్లో మండల ప్రజలు ఎమ్మెల్యేకు అండగా నిలిచారన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని కోరారు. మండలంలో అన్నిగ్రామాల నుండి గత రెండ్రోజులుగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## డైనమిక్ నాయకుడికి శుభాకాంక్షల వెల్లువ - మండల కన్వీనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన తిరుపాడు టీడీపీ యువత



**గడివేముల, జూన్06, ప్రభాతవార్త;** గడివేముల మండలం మొత్తం అన్ని గ్రామాల నుంచి దాదాపు 4200 అఖండ మెజార్టీతో గడివేముల మండలం నుంచి ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి గెలుపు కోసం కృషి చేసిన యంగ్ అండ్ డైనమిక్ నాయకుడు టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డిని గురువారంనాడు తిరుపాడు గ్రామ టీడీపీ యువ నాయకులు గౌరవ యువసేన నియోజకవర్గ అధ్యక్షులు బొమ్మన మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐటీడీపీ ఉపాధ్యక్షులు బీవీఎన్ రాజు, యువకులందరూ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బొకే అందజేశారు. నిరంతరం అనునిత్యం వ్యయ ప్రయాసాలను లెక్కజేయకుండా, నమ్ముకున్న వారికి అండగా నిలుస్తూ మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎమ్మెల్యే గెలుపునకు కృషి చేసిన అలుపెరుగని టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపాడు టీడీపీ పార్టీ యువకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో దంచి కొట్టిన వర్షము







**: వాగులో నిలిచి పోయిన ఆర్టిసి బస్సు**

**: అప్రమత్తమైన డ్రైవరురాజు 25మంది ప్రాణాలను సురక్షితము**

**: ఉధృతంగా ప్రవహిస్తున్న పసుపల వద్ద కొండ వాగు**

**నంద్యాల, జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లాలో వర్షముబుధవారమొ అర్ధరాత్రి నుండి దంచి కొట్టింది., దీనితో జిల్లాలో అన్ని మండలాల్లో బారీగా వర్షపాతము నమోదు అయింది. దీనితో నంద్యాల జిల్లా సంజామల వద్ద వాగులో ఆర్టిసి బస్సు నిలిచి పోయింది.అయితే డ్రైవరు అప్రమత్తమై 25మంది ప్రయానికులతను సురక్షితముగా బసు ఒస నుండి ఒడ్డుకు చేర్చాన సంఘటన గురువారము చోట చేసుకుంది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా బుదవార ము అర్ధరాత్రి నుండి వర్షము దంచి కొట్టింది దీనితో జిల్లాలోని వాగులు వంకలుయ పొంగి ప్రవహిస్తునా ్నయి అందుల బాగంగా బనగానపల్లె మండలంలోని పసుపల వద్ద ఉన్న కొండ మీద నుండి జలపాతము బారీ కిందకు చేరింది.అలాగే సంజామల మండలంలోని బారీగా వర్షపాతము నమోదు అయింది,దీనితో ముక్కమల ముదిగేడు గ్రామల మద్య ఉన్న పాలేరు ఉప్పొంగింది.అలాగే సంజామల వద్ద ఉన్న తీవ్రవాగు కూడా ఉప్పొంగింది అయితే అటు వైపు నుండి అంటే కొండ సుంకేసల నుండి కోవెలకుంట్ల వస్తున్న ఆర్టిసి బస్సు వాగు మద్యలో సడన్గా నిలిచి పోయింది,అందులో 256మంది ప్రయాణికులున్నారు. దీనితో డ్రైవరు రాజు ఒక్క సారిగా అప్రమత్తమై వారందరిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. జిల్లా వివిద మండలాల్లో బుదవారము అర్ధరాత్రి కురిసిన వర్ష పాతవివరాలు అందులో బాగంగా బేతంచెర్లలో 94.2 యంయం,సంజామలల్లో 93.0 యంయం నమోదుపాణ్యంలో 66.8యంయం, బండిఆత్మకేరులో 64.8యంయం,డోన్‌లో 49.2యంయం, గోస్పాడులో 39.2యంయం, అవుకులో 33.4యంయం, బనగానపల్లెఓ 33.3యంయం, నందికోట్కూరులో 32.4యంయం, కొలిమిగుండ్లలోఓ 31.8యంయం, దొర్నిపాడులో 26.6యంయం, మహానందిలో 19.2యంయం, ఆత్మకూరులో17.8యంయం, శిరువెల్లఓ 20.0యంయం, మిడతూరులో 26.4యంయం, కోవెలకుంట ్లఓ 20.0యంయం, గడివేములలో ఓల 16.8యంయం, నంద్యాలలో 12.8యంయం, వెలుగోడులో 10.2యంయం, జూపాడుబగ్లలో 8,8యంయం, ప్యాపిలిలో 7,8యంయం, అళ్లగడ్డలతో 6.8యంయం, చాగలమర్రిలో 5.0యంయం, శ్రీశైలంలో 4,8యంయం, ఉయ్యాలవాడలో4,0యంయం, పాములపాడులో 2,8యంయం, మొత్తం మీద బుదవారమే జిల్లా వ్యాప్తంగా750యంయం నమోదు

## ఎపి సియస్ సెలవుల్లో నూతన సియస్‌గా విజయానంద్?







**నంద్యాల,జూన్ 6,ప్రబాతవార్తప్రతినిది :** రాష్ట్రంలో గత ప్రభుత్వంలో ఉన్న ఐపియస్,ఐఎయస్ అదికారులందరు బుట్ట,పెట్టే న ర్ధ కు ం టు న్నా ర ని సమాచారము. సార్వత్రిక ఎని ్నకల్లో తెలుగు దేశం పార్టి విజయ దురంబి మ్రోగించింది దీనితో గత ప్రభుత్వంలో జగన ్కు వీరవిదేయులుగా బాబును వేదించిన ప్రతి ఐఎయస్, ఐపియస్ అదికారులు తమ సొ ంత పోస్టింగులోకి వెళ్లిడానికి యత్నిస్తున్నారు. అలాగే నిన్నటి వరకు సియస్‌గా జగన చెప్పిందే వేదముగా బావించిన జవహర్‌రెడ్డి ఈ నెలలో పదవీ విరమణ చేస్తున్న తరుణంలో సెలవుల్లో వెల్లారు అయితే నిన్నటి దినము ఉడ్‌బి ముఖ్యమంత్రి అయిన బాబును కలువడానికి వెళ్లి భంగపాటుకు గురి అయ్యారు. అగే మరో ఇద్దరు ఐపియస్ అదికారులు పియస్అర్అంజనేయులు ఈయన పేరుతో కర్నూలు గుంటూరులో బాగా వినపడింది.అయితే కర్నూలు సక్సెయ్ గు ంటూరులో ఇబ్బందులు పడ్డారనే ఆరోపనలు ఉన్నాచి అలాగే మరో ఐపియస్ రఘురామిరెడ్డి కూడగా బాబును కలువడానికి వెళ్లగా తిరస్కారానిక గురి అయ్యారని తెలుస్తోందిఎందుకంటే జగన్ కోసం వీరు నంద్యాలో బాబును అరెస్టులో కీలక పాత్ర పోసించారని తెలుస్తోంది. దీనితో వీరిద్దరికి అయనను కలువడానికి అవకావము లేదు.దీనితో వీరు కూడా ఎక్కడికో పయనము అనేచర్చ జరుగుతున్నటు సమచచారము అయితే సియస్ జవహర్‌రెడ్డి సెలవ్వుల్లో వెల్లారని సమచరాము దీనితో కొత్త సియస్‌గా విజయానంద్ పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారము ఈయనే ఖరారు అయ్యే అవకాశముకూడా మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది.

## బాబును కలిసిన నూతన నవాబు కోట రాజు(బిసి)



**నంద్యాల, జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికల్లో బనగానపల్లె నవాబు కోట రాజుగా ఎన్నికైన బిసి జనార్ధనరెడ్డి గురువారము తెలుగు దేశం పార్టి జాతీయ అద్యక్షులు ఉడ్‌బి ముఖ్యమంత్రి అయిని నారాచంద్రబాబునునాయుడిని మర్యాద పూర్వకముగా కలిసి శుబాకాంక్షలు తెలిపారు. గురువారముమధ్యహ్నాము బనగానపల్లె నవాబు కోట వీరుదైన బిసి జనార్ధనరెడ్డి ఉడవల్లిలోని పార్టి జాతీయ అద ఓఉలు ఉడ్‌బి ముఖ్యమంత్రి అయిన నారాచంద్రబాబు నాయుడు అయన కుమారుడు పార్టిజాతీయ ప్రదాన కార్యదర్శి అయిని నారాలోకేష్‌ను కూడా బిసి కలిసి శుబాకాంక్షలు తెలిపారు.వీరిందరి మద్య దాదాపు 14గంటల పాటు చర్చలుజరిగినట్లు సమారాచారము ఈనెల 12వ తేదిన చంద్రబాబునామయుడు ప్రమాణ స్వీకారము, అలాగే మంత్రి వర్గంపై సుదీర్గముగా చర్చ జరినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్ర ంలో తాజా రాజకీయాలుపై అలాగే భవిషత్తులో అనుసరించాలి ్సన య్యూహముపై చర్చించినట్లు తెలిసింది.

# ఇండియా కూటమికి మద్దతు ఇవ్వండి ప్రత్యేక హోదా ఇస్తాం



**కర్నూలుకలెక్టరేట్ ,జూన్ 6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో గెలిచిన ఎంపిలందరూ ఇండియా కూటమికి మద్దతు తెలిపితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇస్తుందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పి.జి.రాంపుల్లయ్య యాదవ్ తెలిపారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పి.జి.రాంపుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన ఎన్డీయే కూటమికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ ఇండియా కూటమికి తెలుగుదేశం మరియు జనసేన ఎంపి అభ్యర్థులు మద్దతు తెలిపితే ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి సంతకం ప్రత్యేక హోదా పైనే ఉంటుందని రాహుల్ గాంధీ తెలిపారని వివరించారు. లేనిపక్షంలో తెలుగుదేశం మరియు జనసేన ఎంపిల సహకారం బీజేపీ ప్రభుత్వానికి అవసరముంది కనుక బీజేపీ పార్టీ పై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదా సాధించాలని రాంపుల్లయ్య యాదవ్ తెలిపారు. అలాగే జరిగిన సార్వ త్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు భారీగా ఓటింగ్ శాతం పెరిగిందని రాష్ట్రంలో అత్యధికంగా ఓట్లు పొందిన స్థానం కాంగ్రెస్ పార్టీ ఎంపి స్థానం కర్నూలు జిల్లాదని ఈ సందర్భంగా ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అలాగే ఎన్డీయే కూటమి ద్వారా గెలుపొందిన తెలుగుదేశం మరియు జనసేన పార్టీ అధ్యక్షులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్నటువంటి సమస్యల పై దృష్టి పెట్టి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని గతంలో ప్రారంభోత్సవాలు చేసినటువంటి గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తిచేసి సాగు మరియు తాగునీరు అందించాలని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కక్షసాధింపు చర్యలు లేకుండా జిల్లా అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోను అమలు పరచాల్సిన బాధ్యత పూర్తిగా పవన్ కళ్యాణ్ పైనే ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తామని ప్రజలకు మరియు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైతే ప్రజా పక్షాన మేముంటామని తెలిపారు. అనంతరం డీసీసీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన చేస్తునటువంటి జగన్‌మోహన్‌రెడ్డికి సమాధి కట్టామని ఈ రోజు వైఎస్సార్‌సీపీ ఓడిపోవడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీయేనని అలాగే జిల్లాలో తెలుగుదేశం పార్టీ ప్రారంభించినటువంటి ప్రాజెక్టులు పూర్తిచేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు నరసింహులు యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతో బాధ్యతతో తెలుగుదేశం పార్టీకి, జనసేన పార్టీకి పరిపాలన చేసే అవకాశం కల్పించారని ప్రజలు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాజకీయ పార్టీల పోరులో నలిగేపోయేది ప్రజలేనని దేశం రాహుల్ గాంధీని నమ్మినారు కాబట్టి దేశంలో అత్యధికంగా ఎంపి స్థానాలు గెలుపొందడం జరిగిందని కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందినందున కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు దూరమయ్యామని ఎన్డీయే ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రా ష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావాల్సిన బాధ్యత చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల పై ఉందని అలాగే కర్నూలు జిల్లాలో వలసలు పోవడం ఎక్కువగా ఉంటుందని వలసల నివారణకు ప్రత్యేకంగా పథకాలు రూపొందించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

## భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేసిన తిరుపాడు యువత



**గడివేముల, జూన్06, ప్రభాతవార్త;** పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యేగా దాదాపు 41 వేల భారీ మెజార్టీతో గెలిచి ఉమ్మడి కర్నూలు జిల్లా రాజకీయ చరిత్రను తిరగరాసిన గౌరు చరితా వెంకటరెడ్డికి టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం తిరుపాడు యువ నాయకులు గౌరు యువసేన నియోజకవర్గ అధ్యక్షులు బొమ్మన మురళిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుపాడు గ్రామ యువత కల్లూరులోని ఎమ్మెల్యే నివాసంకు వెళ్లారు. ఈ సందర్భంగా తిరుపాడు గ్రామ యువ నాయకులు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి శుభాకాంక్షలు తెలిపి బొకే అందజేశరు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షులు బివిఎన్ రాజు, తిరుపాడు గ్రామ టీడీపీ, జనసేన యువత, నాయకులు పాల్గొన్నారు.

## ముంపు భాదితులను పరామర్శించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూలు రూరల్,జూన్ 6,ప్రభాతవార్త :** మండలంలోని నందనపల్లి గ్రామ పంచాయతీలో లక్ష్మీనగర్‌లో వర్షపునీరు ఇళ్లలోకి రావడం వల్ల జనం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హుటాహుటిన అక్కడికి చేరుకుని ఇళ్లలోకి నీరు చేరిన పరిస రాలను ఆయన పరిశీలించి భాదితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులను ఆదేశించి తక్షణమే భాదితులకు సహాయం అందించాలని కోరడం జరిగింది. గతంలో 15ఏళ్ల క్రితం ఒకసారి వర్షపునీరు ఇళ్లలోకి వచ్చాయని ఇప్పుడు రెండోసారి నీళ్ళు వచ్చాయని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ఈ సమస్యకు శాశ్వత పరి ష్కారం చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు ఈశ్వరయ్యగౌడ్,సాక్షి గోపాల్,రమణగౌడ్,వేణు,అభిలాష్,శరత్‌గౌడ్,శీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సమస్య ఉంది కదా.. త్వరలో పరిష్కరిద్దాం..



**నందికొట్కూరుటౌన్, జూన్ 6, ప్రభాతవార్త ః** నందికొట్కూరునియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య విజయం సాధించిన సందర్భంగా గురువారం నియోజకవర్గంలోని మాజీ సైనికులందరూ కలిసి నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, గిత్తా జయసూర్యలను అభినందించేందుకు అల్లూరు గ్రామంలోని మాండ్ర స్వగృహానికి వెళ్లారు. మాండ్రకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ సైనికులను ఉద్దేశించి మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ మీ సమస్య ఉంది కదా.. త్వరలో పరిష్కరిద్దాం అని అనడంతో మాజీ సైనికులంతా హర్షం వ్యక్తం చేశారు. నందికొట్కూరు నియోజకవర్గానికి చెందిన సుమారు 85 మంది సైనికులు గత ఐదేళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారు. సంబంధిత అధికారులు, గత ప్రభుత్వ ప్రజాప్రతినిధుల దృష్టికి తమ సమస్య తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. అపుడు, ఇపుడు అంటూ కాలయాపన చేస్తూ రావడంతో విసుగు చెందారు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల ముందు సమస్యను మాజీ సైనిక సంఘం నాయకులు మాండ్ర శివానందరెడ్డి దృష్టికి తెచ్చారు. సమస్య పరిష్కారానికి తప్పనిసరిగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన మాండ్ర గురువారం వారిని చూసిన వెంటనే స్పందించి మీకు ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పడంతో ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అగస్టిన్ రాజు, వెంకటేశ్వరరెడ్డి, రఘురామిరెడ్డి, కుటుంబరావు, ప్రసాద్‌లతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు వేడుకలు



**ఆదోనిలీగల్, జూన్06, ప్రభాతవార్త;** ఆదోనిలోని శాఖ గ్రంథాలయంలో మే 1వ తేదీ నుంచి జూన్ 7వ తేదీ వరకు 37 రోజులపాటు జరిగిన సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలను గ్రంథాలయ అధికారిణి సుజాత ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ రమేష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఈ సమ్మర్‌క్యాంపు ద్వారా వివిధ అంశాలపై విజ్ఞానాన్ని సంపాదించుకున్నా రన్నారు. ప్రతిరోజూ ఇలాగే పుస్తకాలను చదవాలని, సమయం ఉన్నప్పుడు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయానికి వెళ్లడం అంటే దేవాలయానికి వెళ్లడం అని, పుస్తకం హస్తక భూషనం అని పుస్తకం చదవడం ద్వారా ఆ పరమైన విజ్ఞానం వస్తుందన్నారు. సెల్‌ఫోన్ చూడడం ద్వారా పుస్తక పఠనంకు దూరమైపోతారన్నారు. సెల్‌ఫోన్‌లు చూడడం ద్వారా మానసికంగా ఆరోగ్యం, కళ్లు దెబ్బతింటాయన్నారు. తల్లిదండ్రులు ముఖ్యంగా పిల్లలకు ఏ పుస్తకమైనా సరే పుస్తక పఠనంపై చదివేలాగా ప్రోత్సహించాలన్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరం 37 రోజులపాటు గ్రంథాలయ అధికారిణి, రిటైర్డ్ ఉపాధ్యాయులను నియమించి పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు యోగా, మెడిటేషన్, బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, డ్రాయింగ్ క్రాఫ్ట్ కల్చర్ యాక్టివిటీస్, ఆటలు, వారికి ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు నేర్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ రమేష్ చేతులమీదుగా ప్యాడ్స్, పెన్నులు, బాక్సులు బహుమతులుగా అందించారు. గ్రంథాలయ సిబ్బంది, రికార్డు అసిస్టెంట్ ఎం.దేవేంద్ర, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొరడా ఝులిపించిన ఫుడ్ సేఫ్టి అధికారులు

**నంద్యాల, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధిః**

స్థానిక బస్టాండ్ దగ్గర ఉన్న డిలైట్ హోటల్‌లో ఫుడ్‌సేఫ్టి అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు తనిఖీలు చేపట్టారు. మాంసాహారాన్ని సేకరించి చెకింగ్ నిమిత్తం ల్యాబ్‌కు పంపిచారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న డిలైట్ హోటల్. హోటల్ అనుమతుల పత్రం అడిగినా అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వని డిలైట్ హోటల్ యాజమాన్యం. తనిఖీల సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి వీడియో తీస్తున్న పాత్రికేయులపై దురుసుగా ప్రవర్తించిన హోటల్ యజమాని ఫిరోజ్.



## శాశ్వత పరిస్కారం కోసం చర్యలు చేపడతాం ; ఎమ్మెల్యే గిత్త జయసూర్య





**మిడుతూరు, జూన్06, ప్రభాతవార్త;** భవిష్యత్‌లో వరద నీటితో గృహాలు, పొలాలు ముంపుకు గురికాకుండా శశ్వతంగా పరిష్కరించేవిధంగా చర్యలు చేపడతామని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మిడుతూరు మండల చుట్టుపక్కల ప్రాంతాల్లో గురువారం తెల్లవారుజామున భారీ వర్ ్షం కురవడంతో పొంగిన కాకిలేరు వాగు వరదనీటి ఉధృతికి మిడుతూరులోని ఎస్సీ కాలనీ, ఎన్టీఆర్ నగర్‌తో పాటు పలు వీధులు, గృహాల్లో, పొలాల్లో వరదనీరు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ ందులు పడుతున్నారు. దీంతో ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డిలు వెంటనే స్పందించి ముపునకు గురైన ప్రాంతాల్లో పర్యటించి అధైర్య పడకండి అంటూ ప్రజలకు భరోసా కల్పించారు. సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తూ పొంగిపొర్లుతున్న కాకిలేరు వాగును కూడా సందర్శించి స్థానికులకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్‌లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కాకిలేరు వాగుపై ఉన్న బ్రిడ్జి ఎత్తును పెంచడం, ఎస్సీ కాలనీలోని వరదనీరు చేరకుండా గోడ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, త్వరలో ఈ విషయంపై సంబంధిత అధికారులతో చర్చించి కార్యాచరణ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ముంపు ప్రాంతాలను తహసీల్దార్ తులసమ్మ పర్యటించి పరిస్థితిని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపామని ఆదేశిస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

## నారా చంద్రబాబునాయుడు లోకేశ్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్ ,జూన్ 6, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌లను బనగానపల్లె తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయ్యారు. ఈ మేరకు ఉండవల్లిలోని చంద్రబాబు నాయుడు నివాసంలో భేటీ అయి నారా చంద్రబాబు నాయుడుకు, నారా లోకేశ్‌లకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అదే విధంగా బనగానపల్లె నియోజకవర్గంలో మంచి మెజార్టీతో గెలుపొందినందుకు బీసీ జనార్ధన్‌రెడ్డిని నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. అలాగే రాబోయే కాలంలో బీసీ జనార్ధన్‌రెడ్డికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.